షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 21 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-


# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ



- పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరుమార్పు
- ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది.
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు
- హైడ్రాకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నట్లు వెల్లడి
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- మూడు యూనివర్సిటీలకు పేర్లు ఖరారు చేశామన్న మంత్రులు

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ సమావేశం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగింది. మంత్రి వర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జలవనరులను ఆక్రమించిన అక్రమార్కులకు ముచ్చెమటలు పట్టిస్తున్న హైడ్రాకు విస్తృత అధికారాలు కల్పిస్తూ కేబినెట్ నిర్ణయించింది. చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోటీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు - మిగతా3లో



# టీటీడీ వ్యవహారంపై సిబిఐతో విచారణ జరపండి

- క్షమించని నేరం చేశారు- బండి సంజయ్
- ఏపీ సీఎంకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లేఖ
- ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం ఆందోళన కలిగిస్తోంది
- హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోంది
- లడ్డూ వ్యవహారంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

హైదరాబాద్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయమై ఏపీ సీఎం చంద్రబాబుకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, ఇది క్షమించరాని నేరం అన్నారు. ఈ అంశంపై సీబీఐ విచారణ కోరాలన్నారు. ఈ లడ్డూ ప్రసాదం వ్యవహారం శ్రీవారి భక్తకోటిని, యావత్ హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా కలచివేస్తోందన్నారు. ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రమేయం లేకుండా ఏళ్లుగా కల్తీ దందా జరిగే అవకాశం ఉండదన్నారు. సీబీఐతో విచారణ జరిపిస్తే నిజాలు నిగ్గు తేలుతాయని, అయితే అంతిమ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. రాజకీయ ప్రయోజనాలను - మిగతా3లో



# హింసను విడనాడాలి

- చొరబాటుదార్లకు చోటు లేకుండా చేయడం బీజేపీతోనే సాధ్యం
- జార్ఖండ్‌లో చొరబాటుదార్లకు చోటు లేకుండా చేయాలంటే అది బీజేపీతోనే సాధ్యం
- మన ఆస్తులను ఆక్రమించి, నకిలీ పెండిండ్లతో మన బిడ్డలను మోసం చేస్తున్నారు
- హింసను వీడి ఆయుధాలు అప్పగించి.. నక్సల్స్ సరెండర్ కావాలి
- ఒకవేళ నక్సల్స్ లొంగిపోని పక్షంలో.. ఎరివేత ఆపరేషన్ ముమ్మరంగా చేస్తాం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

# అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు

- నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచన
- పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం
- అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు
- చాలా రోజులుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపు
- కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది
- ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్‌కార్డులున్నాయి



హైదరాబాద్

రేషన్ కార్డులు జారీకి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నూతన రేషన్ కార్డుల కోసం అక్టోబరు రెండో తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి సంబంధించి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ అధికారులకు పలు సూచనలు చేశారు. అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేదానిపై కసరత్తు చర్చించారు. ఈ అంశంపై త్వరలోనే మరోసారి సమీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో - మిగతా3లో



# అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

- తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ నడిపిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైంది
- తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారు
- నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదు
- కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు అసత్యాలే
- వార్ధాలో జరిగిన సభలో ప్రధాని మోదీ

# సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట



- ఓటుకు నోటు కేసులో సుప్రీం కీలక నిర్ణయం..
- విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవు
- స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారు
- విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోచేయలేం
- కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దు

న్యూఢిల్లీ

సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్‌పై విచారణను అత్యున్నత - మిగతా3లో

# దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి పట్టివేత

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 20** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో గంజాయి తరలిస్తున్న ముఠా ను పట్టుకున్న రాజేంద్ర నగర్ ఎస్ఓటీ దుండిగల్ పోలీసులు పేట్ బషీరాబాద్ లోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన మేడ్చల్ డీసీపీ ఒరిస్సా నుండి ఢిల్లీకి వయా హైదారాబాద్ మీదుగా హెూండా సిటీ కార్ లో గంజాయి తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ఎస్ఓటి మరియు దుండిగల్ పోలీసులు తో దుండిగల్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలో గంజాయి తరలిస్తున్న ముఠాని అదుపులోకి తీసుకున్నారు వారివద్ద నుండి 86 కేజీల ఎండు గంజాయి తో పాటు ఒక కారు 2సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుత పట్టుకున్న వాటి విలువ సుమారు 33 లక్షలు ఉంటుందని తెలిపారు. మొత్తం ఐదుగురు నిందితులు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని ముగ్గురు ఫరారి లో ఉన్నారని తెలిపారు 1) సురేందర్ కుమార్ సింగ్ ఒరిస్సా జిల్లా గజపతి డిస్ట్రిక్ట్ ఉదయగిరి ప్రాంతానికి చెందిన వాడని ఇతనిపై ఇంతకు ముందు రెండు గంజాయి కేసులు ఉన్నాయని తెలిపారు. 2) లక్ష్మీ అనే అమ్మాయి మల్కాన్ గిరి డిస్ట్రిక్ట్ ఒరిస్సా రాష్ట్రం పల్లిమెల ప్రాంతానికి చెందిన అమ్మాయి అని చెప్పారు. వీరిద్దరికి ఒకరికి ఒకరు సంబంధం లేదని మధ్యలో ఏదైనా పోలీస్ చెకింగ్ లాంటి అనుచిత సంఘటన జరగవచ్చు అనే ఉద్దేశంతో భార్యాభర్తలుగా ఒక మెడికల్ ప్రాబ్లం మీద వెళ్తున్నామని పోలీసులకు చెప్పడం జరిగిందని తెలిపారు. మెయిన్ రిసీవర్ ఢిల్లీలో ఉన్న అమిత్ అగర్వాల్ అనే వ్యక్తికి గంజాయి సరఫరా చేస్తున్నారని మెయిన్ సప్లయర్ రాజు ఇతను ఒరిస్సా బరంపురం లో ఉంటాడని వీరికి హెల్ప్ చేసే వ్యక్తి శివ మల్కాన్ గిరి



ప్రాంతాన్ని చెందినవాడని ఏపీ ప్రాంతం సరిహద్దులు దాటేవరకు వీరికి తోడుగా ఉంటాడని తెలిపారు. గంజాయి తరలించడానికి కారులో సపరేటుగా లోపల సీక్రెట్ బాక్సెస్ తయారు




చేసుకున్నారని తెలిపారు. సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు మన ప్రాంతం కాకపోయినా ఎల్లప్పుడు అలర్ట్ గా ఉంటూ సైబరాబాద్ చుట్టుపక్కల చీమ చిటుకుమన్న సరే వారికి ఇన్ఫర్మేషన్ అందే విధంగా నెట్వర్క్ డెవలప్ చేసుకుని ఇంటర్సెప్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి ఎస్ ఓ టి డి సి పి శ్రీనివాస్ అడిషనల్ డీసీపీ సైబరాబాద్ బి శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ ఏసిపి పి రమణారెడ్డి ఎస్వోటి ఇన్ స్పెక్టర్ పి సతీష్ మరియు దుండిగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏ లను వెంటనే విడుదల చేయాలి





– అంబటి భూమేశ్వర్
టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 20:** ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు పెండింగ్ డీఏ లను వెంటనే విడుదల చేయాలని టి ఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లు లను జూన్ నెలలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. 2022-23, 2023-2024 విద్యా సంవత్సరం నుండి జరిగిన పదవ తరగతి పేపర్ల స్పాట్ వాల్యూయేషన్ కు సంబంధించిన బిల్లుల తో పాటు అన్నీ పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలలో వేరే పాఠశాలలకు బదిలీ అయిన 124 మంది ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేస్తూ బదిలీ అయిన స్థానానికి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొలుగురి నరేష్ మండల అధ్యక్షుడు బబ్బురి రాజేందర్ నాయకులు అనిల్ పబ్బ శామకుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గణిత, విజ్ఞాన మేళా







**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 20:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో జరిగిన విభాగ్ స్థాయి గణిత , విజ్ఞాన మేళా ( సిద్దిపేట, జగిత్యాల, కరింనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు) సమారోప్ ( ముగింపు) కార్యక్రమంలో డాక్టర్ వేముల రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లడుతూ ఇలాంటి పాఠశాలల్లో చదువుతో పాటు సంస్కారం నేర్పుతూ నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ పెరుగుతున్నందున వాటికి అనుకూలంగా ఇలాంటి సైన్స్ మరియు గణిత విజ్ఞాన మేళా నిర్వహించడం చాలా గొప్ప విషయమని పిల్లలు భవిష్యత్ లో మంచి లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ మాట్లడుతూ శిశు మందిరం సదాచారం బోధిస్తూ పిల్లలకు మంచి విలువలు నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతున్నారు అని పాఠశాల కమిటీ సమితి సభ్యులను ఆచార్య బృందాన్ని అభినందించారు తదుపరి పోటీలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మీ నారాయణ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు మండల విద్యాధికారి గంగుల నరేశం ప్రభుత్వ ఉపాధ్యాయులు బాజోజి శ్రీనివాస్ శిశు మందిరం విభాగ్ సైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్ పాఠశాల కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్ కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ ప్రదానాచార్యులు గోపు వెంకటేష్ కమిటీ సభ్యులు అందె శివ ప్రసాద్ ఎలిమిల్ల మనోజ్ కుమార్ కొండ బత్తిని అమర్ నాథ్ కొత్త సందీప్ సమితి కార్యదర్శి చెట్ పల్లి శంకర్ సభ్యులు వడ్లకొండ రాజ గంగాధర్ ముదిగొండ రాజేశం పిస్క రమేష్ బీమనాతి రాజ గంగారాం ఆచార్య బృందం పలు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

16 వార్డ్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 20:** ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు. శుక్రవారం వార్డులో మహాలక్ష్మి (సిలిండర్ల సబ్సిడీ) కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహాలక్ష్మి కార్డులను అర్హులైన మహిళలందరికీ మంజూరు చేశారని తెలిపారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు కృషితో నియోజకవర్గంతో పాటు కోరుట్ల మున్సిపాలిటీకి అత్యధిక మహాలక్ష్మి కార్డులు మంజూరు అయ్యాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందున్నారని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. గత పాలకులు అభివృద్ధిని మరిచి కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. మహాలక్ష్మి కార్డులు అందని వారు మరోసారి సరైన పత్రాలను జత చేసి మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. అర్హులందరికీ మహాలక్ష్మి కార్డులను అందించేందుకు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు సహకారంతో అందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగదీశ్వర్ ఆర్ పి పావని కాంగ్రెస్ యూత్ నాయకుడు బలిజ శివ ప్రసాద్ కంబ ఆనంద్ గురువంతుల సత్తయ్య కండ్లే నరేష్ మైస రాజేష్ సదుల ప్రకాష్ ఎండి కిజర్ గని బాయ్ శివ పసుల రవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ని చింపేసిన గుర్తుతెలియని వ్యక్తులు




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందున్న కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ని గురువారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీని చింపారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గూడెపు నాగరాజు శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా గూడెపు నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ కావలిసే చింపినారని ఫ్లెక్సీ ని చింపిన గుర్తుతెలియని వ్యక్తులు ఎవరనేది త్వరలోనే తెలుసుకొని తగిన బుద్ధి చెబుతామన్నారు . ఫ్లెక్సీలను చింపడం ఇలాంటి పనికి మాలిన చిల్లర పనులను మానుకోవాలన్నారు. ఫ్లెక్సీ చింపిన విషయం పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సెప్టెంబరు 20:** ఇబ్రహీంపట్నం మండలం లోని గోధూర్ తిమ్మాపూర్ యామాపూర్ ఫకీర్ కొండాపూర్ వేములకుర్తి భర్తిపూర్ మూల రాం పూర్ ఎర్ధండి కేషాపూర్ కోజన్ కొత్తూర్ ఇబ్రహీంపట్నం కోమటి కొండాపూర్ వర్షకొండ డబ్బా ఎర్రాపూర్ అమ్మక్క పేట గ్రామాలకు 62 మంది లబ్ధిదారులకు ఆరవై రెండు లక్షల ఏడువేల ఒక వంద తొంభై రెండు రూపాయల విలువగల (6,207,192/-) కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుల గ్రామాలకు వెళ్లి పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తోపాటు ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి నేమూరి సత్యనారాయణ జాజాల జగన్ నోముల లక్ష్మారెడ్డి ఎలేటి చిన్నారెడ్డి గుంటి దేవన్న భోనగిరి భూమేష్ టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రుచికరమైన భోజనానికి చిరునామాగా "శైనీస్ కిచెన్" నిలవాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ...





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 20:** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన "శైనీస్ కిచెన్స్" ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ అద్వితీయ రుచులకు చిరునామాగా "శైనీస్ కిచెన్" నిలవాలన్నారు. రుచికరమైన భోజనాన్ని అందిస్తూ చుట్టుపక్కల వినియోగదారుల మన్ననలను పొంది దిన దినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీర్ పూర్ రాజు ఎమ్మెల్యేలు కెపి వివేకానంద్ మాధవరం కృష్ణారావు అనిల్ జాదవ్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ జిహెచ్ఎంసి కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ లు వార్డు సభ్యులు మహిళా నాయకురాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 20:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పద్మశాలి భవన్ లో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి వైస్ చైర్మన్ చిదుర సురేష్ 320జి గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు ల సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల లోని కోటి నవదుర్గ పద్మశాలి భవన్ లో "ఉచిత నేత్ర వైద్య శిబిరం" నిర్వహించారు కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి యందు ఉచితంగా నిర్వహించబడే మోతే బిందు కంటి ఆపరేషన్ కొరకు డాక్టర్ ప్రభాకర్ 100 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 45 మంది ఆపరేషన్ లకు ఎంపిక చేశారు వీరిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించారు . ఈ వైద్య శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత కార్యదర్శి పొలాస గీతా రాణి కోశాధికారి మంచాల రోజా రమణి జోన్ చైర్మన్ ఆడెపు కమల ఆర్సీ పోతని ప్రవీణ్ ఆడెపు మధు మంచాల జగన్ పోల హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో బాలికల హాస్టల్ కు పరుపులు అందజేత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి విద్యార్థినులు నిద్రపోవడానికి ఇబ్బంది కలుగుతుందన్న విషయాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఎమ్మెల్యే ఐలయ్య స్పందించి బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 60 పరుపులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆ హాస్టల్ విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ హాస్టల్ వార్డెన్ ఆర్ శైలజ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎస్ విజయకుమార్ కట్టెగొమ్ముల సాగర్ రెడ్డి ఎగ్గిడి శ్రీశైలం కందగట్ల నరేందర్ వల్లెపు ఉప్పలయ్య పోరల్ల సతీష్ మల్లెల శ్రీకాంత్ అంగిడి ఆంజనేయులు జట్ట సిద్ధులు జూకంటి సంపత్ కలకుంట్ల లోకేష్ కొన్నె మల్లేష్ ఆలేటి పాండు వల్లపు కుమార్ దండుగుల యాదగిరి శ్రీను రవి తదితరులు పాల్గొన్నారు.

## అయిల కరుణాకర్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు భోజనం ప్లేట్ లు అందజేత



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 20:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన అయిల కరుణాకర్ అనారోగ్యంతో ఈ నెల 12న మరణించడం జరిగింది. కరుణాకర్ తో చదివిన పదవ తరగతి స్నేహితులు అదే గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు శుక్రవారం భోజనం చేసే ప్లేట్లను జ్ఞాపకార్థంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కంతి విక్రమ్ కే సాయికుమార్ ఎం ఉదయ్ కే విక్రమ్ పి శ్రీకాంత్ పి ఉదయ్ జి కనకరాజు కే గోపి బి కళ్యాణ్ చరణ్ పి అనిల్ కుమార్ కే ప్రశాంత్ వై రామ్ సీహెచ్ ఎలేందర్ కే నందిని ఎ హేమలత బి ప్రవళిక కే సౌమ్య పాఠశాల సిబ్బంది స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన సరాఫ్ కృష్ణ ప్రసాద్ ను అభినందించిన మెట్ పల్లి బ్రాహ్మణ యువజన సంఘం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 20:** మెట్ పల్లి పట్టణానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్ల-రాజన్న సిరిసిల్ల జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న సరాప్ కృష్ణ ప్రసాద్ జూనియర్ లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ లో ఫిజిక్స్ లో పరిశోధకులు గా చేరారు. ఫిజికల్ , స్పెక్ట్రాస్కోపిక్ (ఆప్టికల్, ఈ.పి.ఆర్, ఎఫ్.టీ.ఐ.ఆర్ అండ్ రామన్) స్టడీస్ ఆన్ ఆల్కలైన్ ఎర్త్ ఆక్సైడ్ కంటైనింగ్ మిక్సెడ్ అల్కలి టెట్రా బోరేట్ గ్లాసెస్ అనే అంశంపై పరిశోదన ను డాక్టర్. జి. రామ దేవుడు పర్యవేక్షణ లో చేశారు. అందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ ను ప్రకటించింది. కృష్ణ ప్రసాద్ కు డాక్టరేట్ రావడం పట్ల మెట్ పల్లి బ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులు నారంబట్ల హరిప్రసాద్ శర్మ ఉపాధ్యక్షులు దోమకొండ కృష్ణ ప్రసాద్ శర్మ ప్రధాన కార్యదర్శి మేడిపల్లి మోహన శర్మ కోశాధికారి మునిగోటి రవి శర్మ సహాయ కార్యదర్శి మోర్తాడ్ అరుణ్ శర్మ సంతోష్ శర్మ గిరిధర్ శర్మ చందు శర్మ మహేష్ శర్మ తదితర సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు .

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాకాసి తండా వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 20:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతి లో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన గ్రామస్థులకు రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ కే శరత్ చౌదరి సహకారంతో రోటరీ క్లబ్ చైర్మన్ కందుల కొండల రావు ఆధ్వర్యంలో రాకాసి తండా వరద బాధితులకు నిత్యావసర సరుకులు వెయ్యి రూపాయల విలువ గలిగిన వస్తువులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తిరుమలాయపాలెం తహసిల్దార్ పీవీ రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాతో పాటు ఆంధ్రాలో అనేక కుటుంబాలు వరద తాకిడికి నిరాశ్రయులైన వారందరికీ తెలంగాణలో 25 లక్షల రూపాయల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల రూపాయలు వ్యయంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకొని 78 కుటుంబాలకు నిత్యం వాడే వస్తువులు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాకాసి తండా ప్రజలు ధైర్యంగా ఉండాలని వారిని ఆదుకోవడానికి వ్యాపారస్థులు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఖమ్మం రోడ్డు రోటరీ క్లబ్ చైర్మన్ కందుల కొండలరావు స్వచ్ఛంద సేవకులు ఏటుకూరి ఉపేందర్ మాజీ అధ్యక్షులు రామకృష్ణ ఉపాధ్యక్షులు జే వెంకటరెడ్డి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ కి సుధాకర్ ఇంజమ్ యాకూబ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ ఎన్నారై సెల్



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 20:** గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం జీఓ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని టీ పీసీసీ ఎన్నారై సెల్ గల్ఫ్ జెఏసి బృందం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. సహకరించిన మంత్రివర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీం రెడ్డి చెన్నమనేని శ్రీనివాస రావు తోట ధర్మేందర్ గల్ఫ్ జెఏసి నాయకులు గుగ్గిల్ల రవి గౌడ్ మచ్చ మల్లికార్జున్ దువాస రామకృష్ణ కాటి పెల్లి శ్రీనివాస రెడ్డి షేర్ నర్సారెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో క్రీడా పోటీలు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 20:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ బాలికల క్రీడా మైదానంలో ఎస్ జి ఎఫ్ ఐ మండల చైర్మన్ మండల విద్యాధికారి దేవా ఆదేశాల మేరకు మండల కన్వీనర్ జి పూర్ణిమ ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలు అండర్ 14 అండర్ 17 బాల బాలికల విభాగాలలో నిర్వహించారు ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన జట్లకు మహాదేవ పూర్ మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు సహాయంతో మెమొంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్సింగ బాపు మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని విద్యార్థులకు సూచించారు. ఎస్ జి ఎఫ్ ఐ మండల కన్వీనర్ పూర్ణిమ మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థిని విద్యార్థులకి శరీర దృఢత్వానికి మరియు మానసిక పరిపక్వత కు దోహదపడతాయని మరియు క్రీడలలో రాణించినట్లయితే బంగారు భవిష్యత్తు ఉంటుందని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అలాగే ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సిరంగి రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను సాధించి జిల్లా రాష్ట్ర దేశ స్థాయిలో ఆడి మండలానికి,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సరిత ప్రాథమిక



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి సరావత్ సుల్తానా పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత ఎల్కటి శరత్ నాగేశ్వరరావు మండల డిటిఎఫ్ మడక మధు సారంగపాణి వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్ జి ఎఫ్ ఐ కాటారం మండల కన్వీనర్ జి విజయలక్ష్మి కార్తీక్ సులోచన రాంబాబు అజయ్ మహేందర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

## కొత్త ఆర్ఓబీలు మంజూరు చేయండి
## రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరిన ఎంపి అర్వింద్


**అతికొద్ది రోజుల్లో ఖాజీపేట్ - దాదర్ రైలు ప్రారంభం - మంత్రి హామీ**

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 20 :** పార్లమెంట్ పరిధిలో ప్రస్తుతం నడుస్తున్న ఆర్వోబీల నిర్మాణాలను వేగవంతం చేసేలా అధికారులకు తగు సూచనలు జారీ చేయాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి ని కోరారు నిజామాబాద్ ఎంపీ అర్వింద్. ఈ సందర్భంగా ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయి, పార్లమెంట్ పరిధిలో రైల్వేల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వారానికి ఒకసారి నడిచే ఖాజీపేట - దాదర్ రైలు ను అత్యంత త్వరగా నడిపి వారానికి మూడుసార్లు నడిచేలా చేయాలని ఎంపీ కోరగా అతి కొద్ది రోజుల్లో రైలు నడిచేలా తగు చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో అవసరమైన చోట్ల కొత్త ఆర్ఓబీలు ఆర్ యూబీల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని దేశ రాజధాని ఢిల్లీకి నిజామాబాద్ మీదుగా రైలు సర్వీస్ ని నడపాలని పార్లమెంట్ పరిధి మీదుగా తిరుపతి ముంబై లకు కొత్త రైళ్లు నడపాలని కోరారు. అంతేకాకుండా గత రాష్ట్ర ప్రభుత్వాల జాప్యం కారణంగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆర్మూర్ - ఆదిలాబాద్ మరియు బోధన్ -బీదర్ రైల్వే లైన్ల మంజూరు చర్యలను వేగవంతం చేయాలని ఎంపీ అర్వింద్ కోరారు. అమృత్ భారత్ కింద 53 కోట్లతో చేపడుతున్న నిజామాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను ఆయనకు వివరించారు. ఇవే కాకుండా పార్లమెంట్ పరిధిలో రైల్వేల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ పేర్కొన్నారు. తాను చేసిన విజ్ఞప్తుల పట్ల మంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్టు మంత్రి వివరించారని దానికి వారికి ధన్యవాదములు తెలియజేస్తున్నానని ఎంపీ అర్వింద్ మీడియా ప్రకటన విడుదల చేసారు.



## రచయిత మధు మోహన్ ఉదయగిరి
# రచించిన భావ తరంగాలు పుస్తకావిష్కరణ




**- ఆవిష్కరించిన సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ**

**- బోడుప్పల్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు.**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 20 :**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో నివాసముండే రచయిత మధు మోహన్ ఉదయగిరి రచించిన భావం తరంగాలు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కవి జాతీయ ఉత్తమ సినిగేయ రచయిత అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ పాల్గొని మధుమోహన్ ఉదయగిరి రచించిన బావ తరంగాలు పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన జీవిత అనుభవాలను గుర్తు చేసుకుంటూ గుడిపాటి వెంకటాచలం సిరివెన్నెల వేటూరి వంటి కవులు జీవితంలో వారు పడిన శ్రమ వారు రాసిన కవిత్వాలు కథలు సమాజాన్ని ఎంతగానో ప్రతిబింబించే విధంగా చేశాయని అన్నారు. అలాగే ఈ పుస్తకం హృదయాన్ని మలుచుకునే విధంగా ఉంది అని అన్నారు.

ఈ పుస్తకం ధారావాహికంగా ఉండాలని ఆశించారు. రచయిత మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు. అనంతరం పుస్తక రచయిత మధు మోహన్ ఉదయగిరి మాట్లాడుతూ సమాజంలో ఉన్న బుగ్గతలు అసమానతల గురించి ఎక్కువగా రాశానని వాస్తవిక జీవిత అనుభవాలు జీవితంలో తాను అనుభవించిన సంఘటనలు ఉద్యమాలలో జరిగిన సంఘటనలు పుస్తకంలో రాశానని అన్నారు ఈ సమాజానికి ఎంత ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన సుద్దాల అశోక్ తేజ కాలనీ వాసులకు ఈ పుస్తకం రాసేందుకు ప్రోత్సహించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ మధుమోహన్ ఉదయగిరి మరిన్ని కవితలు పాటలు రాయాలని ఆకాంక్షించారు.

## స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కొత్త లక్ష్మి రవి గౌడ్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 20:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛత హి సేవా-2024 పక్షం రోజుల కార్యక్రమాల్లో భాగంగా 2వ డివిజన్ చింతల్ చెరువు వద్ద స్థానిక కార్పొరేటర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ సానిటరీ ఇన్ స్పెక్టర్ కమలాకర్ జవాన్ వినోద్ కాలనీ వాసులు స్థానిక ప్రజలతో కలిసి చెత్తను తొలగించే కార్యక్రమం నిర్వహించారు . సందర్భంగా కార్పొరేటర్ కొత్త లక్ష్మి రవి గౌడ్ మాట్లాడుతూ మనతో పాటు మన పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవడం చాల అవసరం అని ప్రతి ఒక్కరు తమ చుట్టు ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హింసను విడనాడాలి

**న్యూఢిల్లీ :** చొరబాటుదార్లు మన నాగరికతను నాశనం చేస్తున్నారని, మన ఆస్తులను ఆక్రమించి, నకిలీ పెండిండ్లతో మన బిడ్డలను మోసం చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. జార్ఖండ్‌లో చొరబాటుదార్లకు చోటు లేకుండా చేయాలంటే అది బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర హోంమంత్రి శుక్రవారం గిరిధ్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు.

ఇక అంతకుముందు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నక్సల్స్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఆయుధాలను వదిలిపెట్టాలని ఆయన కోరారు. హింసను వీడి ఆయుధాలు అప్పగించాలని, నక్సల్స్ సరెండర్ కావాలని ఆయన తెలిపారు. ఒకవేళ నక్సల్స్ లొంగిపోని పక్షంలో.. ఎరివేత ఆపరేషన్ ముమ్మరంగా చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. మావోయిస్టులపై జరిపిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అమిత్ షా అన్నారు. ఇప్పుడు ఈ సమస్య ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాల్లో మాత్రమే ఉంని, పశుపతినాథ్ (నేపాల్) నుంచి తిరుపతి (ఆంధ్రప్రదేశ్) వరకు



కారిడార్ నిర్మించాలని మావోయిస్టులు ఒకప్పుడు ప్లాన్ చేశారని చెప్పారు. హింసను విడనాడాలని, ఆయుధాలు వదలి లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా నక్సలైట్లకు విజ్ఞప్తి చేశారు. నక్సలైట్లు అలా చేయకుంటే వారిపై సమగ్ర పోరాట యాత్ర చేపడుతామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల హింసాకాండలో 55 మంది బాధితులను షా పరామర్శించారు. 'బస్తర్ పీస్ కమిటీ' రూపొందించిన డాక్యుమెంటరీని కూడా షా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఆయన పంచుకున్నారునక్సలైట్ల హింసను, భావజాలాన్ని దేశంలో రూపుమాపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయం తీసుకున్నారని, ఈశాన్య మిలిటెంట్ల మాదిరిగానే హింసను విడనాడాలని, ఆయుధాలు విడనాడి లొంగిపోవాలని నక్సలైట్లకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను.. అని అన్నారు. మీరు మా మాట వినకుంటే నక్సలైట్లను పూర్తిగా అంతమొందించే ఆపరేషన్ ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 31, 2026 నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సల్స్ హింసాత్మకంగా ప్రభావితమైన ప్రజల కోసం హోం మంత్రిత్వ శాఖ త్వరలో సంక్షేమ పథకాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తోందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో హోం మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోందన్నారు. ఉద్యోగాలు, ఆరోగ్య సంరక్షణ, ఇతర రంగాలలో మా సంక్షేమ చర్యల ద్వారా వీలైనంత వరకు సహాయం చేస్తామన్నారు.నక్సలైట్లు తమ స్వలాభం కోసం చాలా మంది ప్రజల హక్కులను లాక్కోవడమే కాకుండా, వారిని తీవ్రంగా హింసించి చంపుతున్నారని, అందుకే ప్రజలు కూడా వారివైపు మొగ్గు చూపవద్దని సూచించారు

# అత్యంత అవినీతి పార్టీ కాంగ్రెస్

**వార్దా/హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ప్రధాని మోదీ. తెలంగాణ రైతుల్ని కాంగ్రెస్ మోసం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణలో ఎన్నికల సమయంలో రైతుల రుణం మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్ద పెద్ద వాగ్ధానాలు చేసిందని, కానీ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత రైతుల్ని పట్టించుకోలేదని మోదీ తెలిపారు. తెలంగాణ రైతులు ఇప్పుడు రుణమాఫీ కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. తెలంగాణ రైతుల్ని పట్టించుకునేవారే లేరని ఆయన అన్నారు. అత్యంత అవినీతికర పార్టీ కాంగ్రెస్ అని మోదీ సీరియస్ అయ్యారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ ఆ పార్టీని నడిపిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ రోజు చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి, మహాత్మా గాంధీ లాంటి వ్యక్తితో లింకున్న పార్టీ కాదు అని అన్నారు. పీఎం విశ్వకర్మ స్కీమ్‌కు ఏడాది పూర్తి అయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్దాలో జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీలో ద్వేషమనే దెయ్యం ఎంటరైనట్లు ఆయన తెలిపారు. నేటి కాంగ్రెస్ పార్టీలో దేశభక్తి అనే శ్వాస లేదన్నారు. కాంగ్రెస్ నేతలు యాంటీ ఇండియా ఎజెండాను కొనసాగిస్తున్నారని, రిజర్వేషన్ వ్యవస్థపై అమెరికాలో వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ నేతను స్వంత పార్టీ నాయకులే తప్పుపడుతున్నారని ఆరోపించారు. అవినీతమమైన పార్టీ ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీనే అని, ఆ పార్టీ కుటుంబీకులే .. అత్యంత అవినీతిపరులని మోదీ విమర్శించారు. గణపతి పూజను కూడా కాంగ్రెస్ పార్టీ ద్వేషిస్తుందన్నారు. గణపతి పూజకు వెళ్తే కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కర్నాటకలో గణపతి బప్పను చెరశాలలో వేశారని, ఓ విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో పెట్టారని ఆయన పేర్కొన్నారు. గణపతి బప్పకు జరిగిన



అవమానంపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాట్లాడడం లేదని, వాళ్లు తమ నోటిని కట్టేసుకున్నరాన్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, మోసాలు.. అబద్దాలు.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నాయని, మహా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయాలు, అవినీతి కోసం కాంగ్రెస్ పార్టీ రైతుల్ని వాడుకున్నట్లు ఆరోపించారు. రైతుల్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో ఛాన్సు ఇవ్వకూడదని మోదీ అన్నారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదన్నారు. ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీల ఎదుగుదలను కాంగ్రెస్ అడ్డుకున్నదని, ఈ కులాలను తొక్కిపెట్టిన కాంగ్రెస్‌ను పారద్రోలాలన్నారు. లబ్ధిదారులు కేవలం కార్మికులే కాకూడదని, వాళ్లు ఔత్సాహిక వ్యాపారవేత్తలు కావాలన్నారు. టెక్స్‌టైల్ మార్కెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయాలన్న దీక్ష తమ ప్రభుత్వంలో ఉన్నట్లు చెప్పారు. భారతీయ సంప్రదాయ నైపుణ్యాన్ని దెబ్బీయాలని బ్రిటీష్ పాలకులు కుట్ర పన్నారని, కానీ మహాత్మా గాంధీ గ్రామీణ సంప్రదాయ స్కిల్స్‌కు ఊతం ఇచ్చారని, కానీ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని పాలించినవాళ్లు విశ్వకర్మ వర్గీయులను విస్మరించినట్లు ప్రధాని మోదీ ఆరోపించారు.

దీంతో ఆ రంగం కుదేలైందన్నారు. విశ్వకర్మ స్కీమ్‌తో గత ఏడాదిలో 20 లక్షల మంది లబ్ధి పొందారని, మరో 8 లక్షల మంది వివిధ స్కిల్స్‌లో శిక్షణ పొందినట్లు చెప్పారు. విశ్వకర్మ యోజన కేవలం ప్రభుత్వ పథకం కాదు అని, వేల సంవత్సరాల నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి వాడుకోవాలన్నారు.

**తెలంగాణలో రుణ మాఫీపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు..!**

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరిత హామీలు అసత్యాలేనని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తెలంగాణలో రైతు రుణాలను మాఫీ చేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులను మోసం చేసిందని చెప్పారు.దిక్కుతోచని స్థితిలో తెలంగాణ రైతాంగం రుణ మాఫీ కోసం తిరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ రైతులను నిండా ముంచిందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలోని వార్ధాలో శుక్రవారం ఓ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇవాళ గతంలోలా లేదని అన్నారు. ఇవాళ కాంగ్రెస్ లో దేశభక్తి స్ఫూర్తి లోపించిందని అన్నారు. విదేశీ గడ్డపై కాంగ్రెస్ నేతలు వాడుతున్న భాషను చూస్తే బాధేస్తోందని చెప్పారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం, దేశ సంస్కృతిని అవమానపరచడం వంటి దేశ వ్యతిరేక అజెండాతో ముందుకెళుతున్నారని ఆరోపించారు. తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సల్స్ వంటి వారితో ఇవాళ కాంగ్రెస్ పార్టీ నడుస్తున్నదని అన్నారు. ఇవాళ దేశంలో అత్యంత అవినీతి, నిజాయితీ లేని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని మండిపడ్డారు. దేశంలో అత్యంత అవినీతి కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజ కుటుంబమేనని ప్రధాని మోడీ ఆరోపించారు. అవినీతి, కుంభకోణాల్లో కాంగ్రెస్ పార్టీని మించిన వారెవరూ లేరని ప్రధాని ఎద్దేవా చేశారు.

## రోడ్‌షోతో ఎన్నికల ప్రచారానికి కేజ్రీవాల్ షురూ



**జగాధరి:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారంనాడు శ్రీకారం చుట్టారు. యమునానగర్‌లోని జగాధరి అసెంబ్లీ నియోజకవర్గంలో రోడ్‌షో నిర్వహించారు. షెడ్యూల్ ప్రకారం 11 జిల్లాల్లో 13 ర్యాలీల్లో కేజ్రీవాల్ పాల్గొనున్నారు. హర్యానాలోని 90 నియోజకవర్గాలకు 'ఆప్' సొంతంగానే పోటీ చేస్తోంది.

**సీతమ్మలా నేనూ అగ్నిపరీక్షను ఎదుర్కొంటున్నా**

సీఎం పదవికి రాజీనామా చేసి ప్రజల వద్దకు వెళ్లడం ద్వారా తాను "అగ్నిపరీక్ష'కు సిద్ధమైనట్టు కేజ్రీవాల్ ఇటీవల తన రాజీనామా అనంతరం వ్యాఖ్యానించారు. "నేను అగ్నిపరీక్షకు సిద్ధమయ్యాను. రాముడు 14 ఏళ్ల అరణ్యవాసం ముగించుకున్నప్పుడు సీతమ్మ తల్లి అగ్నిపరీక్షను ఎదుర్కొంది. అలాంటి పరీక్షనే ఇవాళ నేను ఎదుర్కొంటున్నాను. కేజ్రీవాల్ నిజాయితీపరుడు కాదని ప్రజలు అనుకుంటే నాకు ఓటు వేయవద్దు. కానీ నేను నిజాతీపరుడని విశ్వసిస్తేనే ఓటు వేయండి. ఢిల్లీ ప్రజలు తిరిగి ఎన్నుకున్నప్పుడే సీఎం పదవి చేపడతాను" అని కేజ్రీవాల్ తెలిపారు.

**హర్యానా ప్రచారం**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డబ్‌వాలీ, రానియా, భివాని, మెహమ్, పుంద్రి, రేవారి, దాద్రి, అస్సాంథ్, బల్లడ్‌గఢ్, బద్ర నియోజకవర్గాల్లో కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. కీలక నగరాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రధానంగా స్థానిక అంశాలపై ప్రసంగించనున్నారు. హర్యానాలో కాంగ్రెస్‌తో సీట్ల షేరింగ్ వ్యవహారంలో అవగాహన కుదరకపోవడంతో ఆప్ సొంతంగానే ఎన్నికల బరిలోకి దిగుతోంది.

## రాహుల్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు.. బీజేపీపై మండిపడిన ప్రియాంక గాంధీ

**ఢిల్లీ :** లోక్ సభ పక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ సభ్యులు చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోదీకి రెండు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఆ లేఖపై గురువారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంకో లేఖ రాశారు. అందులో రాహుల్‌ను విఫల నాయకుడిగా పేర్కొన్నారు. త్వరలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ తమ నాయకుడిని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తోందని నడ్డా ఆక్షేపించారు.




యువరాజు ఒత్తిడితో కాంగ్రెస్ 'కాపీ పేస్ట్' పార్టీగా మారిందంటూ ఖర్గేకు రాసిన లేఖలో జేపీ నడ్డా పేర్కొన్నారు. "ఖర్గే లేఖలో రాహుల్ సహా మీ నాయకుల అకృత్యాలను ఉద్దేశపూర్వకంగా మరిచిపోయినట్లు అనిపిస్తుంది. ఆ విషయాలను మీ దృష్టికి వివరంగా తీసుకురావాలని భావించా.. దేశంలోని పురాతన రాజకీయ పార్టీ ప్రస్తుతం యువరాజు రాహుల్ గాంధీ ఒత్తిడితో కాపీ పేస్ట్ పార్టీగా మారిపోవటం బాధాకరం"అని నడ్డా పేర్కొన్నారు.

**చౌకబారు రాజకీయాలు..**

ఈ లేఖపై ప్రియాంక గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు ఆమె ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "ప్రధాని మోదీకి ఖర్గే లేఖ రాశారు. ప్రధానికి ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం, పెద్దల పట్ల గౌరవం ఉంటే ఈ లేఖకు ఆయనే స్వయంగా సమాధానం ఇచ్చేవారు. బదులుగా ఆయన జేపీ నడ్డా ద్వారా చౌకబారు ప్రత్యుత్తరం రాసి పంపారు. 82 ఏళ్ల సీనియర్ నేతను అగౌరవపర్చాల్సిన అవసరం ఏముంది. ప్రశ్నలు అడగడం, మాట్లాడటం ప్రజాస్వామ్యం సంప్రదాయం. సమాజంలో కూడా గౌరవం, మర్యాద వంటి విలువలకు ఎవరూ అతీతులు కాదు. ఖర్గే లేఖకు స్వయంగా సమాధానం ఇచ్చిఉంటే మోదీకి గౌరవంగా ఉండేది. ప్రజల దృష్టిలో ఆయన గౌరవం మరింత పెరిగేది. ప్రభుత్వంలో అత్యున్నత పదవుల్లో ఉన్న నాయకులు ఇలాంటి సంప్రదాయాలను తిరస్కరించడం విచారకరం" అని ప్రియాంక మండిపడ్డారు.

## మమ్మల్ని ఎన్నుకుంటే మళ్లీ 'దర్బార్ మూవ్'

**శ్రీనగర్:** జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో తమను అధికారంలోకి తీసుకు వస్తే చారిత్రక 'దర్బార్ మూవ్'ను పునరుద్ధరిస్తామని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా హామీ ఇచ్చారు. జమ్మూ, కశ్మీర్ మధ్య ఐక్యతను పాదుకొలిపేందుకు ఈ చర్య దోహదపడుతుందని చెప్పారు. జమ్మూ, కశ్మీర్‌ను రాజకీయంగా, ఆర్థికంగా, భావోద్వేగాల పరంగా అనుసంధానించే వారధి 'దర్బార్ మూవ్' అని గుర్తు చేశారు. ఇందువల్ల రెండు ప్రాంతాల మధ్య ఎలాంటి విభజన ఉండదని, అది ఎంతమాత్రం సరికాదని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దశాబ్దాలుగా అనుసరిస్తున్న 'దర్బార్ మూవ్' ప్రక్రియను పునరుద్ధరిస్తామని వాగ్దానం చేశారు.



**ఏమిటీ దర్బార్ మూవ్**

దీనికి 152 ఏళ్ల చరిత్ర ఉంది. మహారాజా రణ్‌బీర్ సింగ్ పాలనలో 1872లో ఈ దర్బార్ మూవ్‌ను ప్రారంభించారు. ఆ ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలన్నీ ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమ్మర్ రాజధాని శ్రీనగర్‌కు షిఫ్ట్ అవుతాయి. ఆ తర్వాత ఆరు నెలలు వింటర్ క్యాపిటల్ జమ్మూకు షిఫ్ట్ అవుతాయి. మే నుంచి అక్టోబర్ వరకూ సమ్మర్ సీజన్‌లో ప్రభుత్వ అధికారులు, యంత్రాగం అంతా శ్రీనగర్ నుంచి పనిచేస్తారు. నవంబర్ నుంచి ఏప్రిల్ వరకూ వింటర్‌లో జమ్ము నుంచి పనిచేస్తుంటారు. రెండు ప్రాంతాల (జమ్ము, కశ్మీర్) మధ్య సమదృష్టితో వ్యవహరించడం ఈ చర్య ముఖ్య ఉద్దేశం. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఇది దోహదం చేసేధనే అభిప్రాయం బలంగా ఉంది.

**వివాదం, సస్పెన్షన్**

నిజానికి దర్బార్ మూవ్ విషయంపై ఎలాంటి వివాదం లేనప్పటికీ ఈ చర్య వల్ల రాష్ట్ర ఖజానాకు భారం ఎక్కువవుతోందనే వాదన మాత్రం ఉంది. ప్రభుత్వ ఆఫీసులు, రికార్డులు, సిబ్బందిని తరలించడం వల్ల ఏటా వందల కోట్లు ఖర్చవుతోందని పలువురి వాదన. కోవిడ్ మహమ్మారి సమయంలో ఖర్చు విషయంలో ఈ ఆందోళనలు మరింత పెరగడంతో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ విధానాన్ని 2021 జూన్ 30న సస్పెండ్ చేశారు. అయినప్పటికీ కూడా ఈ అంశం ఈ ప్రాంతంలో రాజకీయంగా, సాంస్కృతిక పరంగా కీలకాంశంగానే కొనసాగుతోంది. సమ్మిళత వృద్ధి, ప్రాంతీయ సామరస్యతకు ఈ చర్య కీలకమనే అభిప్రాయం బలంగానే ఉంది.

## తిరుమల ప్రసాదం వివాదంలో బీజేపీ పాత్ర ఉంటే ప్రజలు క్షమించరు : ప్రమోద్ తివారీ




తిరుపతి ప్రసాదం లడ్డూల తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వును ఉపయోగిస్తున్నారనే వివాదంపై కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో పంపిణీ చేసే లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును వాడుతున్నారని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామి అయిన టీడీపీ ఆరోపిస్తోందని, ఇది దేశ ప్రజల విశ్వాసాలను బీజేపీ వమ్ము చేయడంగా పరిగణించాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బీజేపీ, బీజేపీ సర్కార్‌లో టీడీపీ భాగస్వామ్య పక్షాలుగా ఉన్నందున ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని వ్యాఖ్యానించారు. ఈ పాపంలో బీజేపీ పాపం ఉంటే దేశ ప్రజలు ఎన్నటికీ కాషాయ పార్టీని క్షమించరని స్పష్టం చేశారు. కాగా, తిరుమల లడ్డూ తయారిలో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని టీటీడీ ఈవో శ్యామలారావు స్పష్టం చేశారు. ల్యాబ్ నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా కల్తీ జరిగినట్టు గుర్తించి సరఫరాదారు నుంచి నెయ్యి కొనుగోలును ఆపివేశామని పేర్కొన్నారు. శుక్రవారం టీటీడీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లడ్డూ కల్తీపై వివరాలను వెల్లడించారు.తిరుమల ఆలయాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారని, అటువంటి చోట కల్తీ జరగడం దారుణమన్నారు. ఏపీలో అధికార మార్పిడి జరిగిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈవోగా బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. లడ్డూ నాణ్యత, ప్రమాణాలు తగ్గాయని భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి తన దృష్టికి తీసుకొచ్చారని వెల్లడించారు.

## హర్యానాలో అసెంబ్లీ ఎన్నికల వేడి.. ఆ రాష్ట్ర సర్కారుపై ఖర్గే వ్యంగ్యాస్త్రాలు

హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. పోలింగ్ తేదీ దగ్గర పడటంతో అక్కడ ఎన్నికల వేడి రాజుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలపై హామీల వర్షం కురిపిస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హర్యానా ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియోను ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. హత్యల్లో, కిడ్నాపింగ్‌లలో హర్యానా సర్కారు నెంబర్ వన్‌గా ఉంది. రైతులకు కనీస మద్దతు ధర లభించలేదు. దానికి బదులుగా వారి కోసం నల్లచట్టాలు వచ్చాయి. హర్యానా ప్రభుత్వం గత పదేళ్లుగా నిద్రపోతోంది. ప్రజలారా మీరు మేల్కొండి..! కాంగ్రెస్ లావో.. హర్యానా బచావో' అని ఖర్గే వీడియోలో పేర్కొన్నారు. తాజాగా కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఉచిత వైద్యం 25



లక్షల వరకు పెంచుతూ హామీ ఇచ్చింది. బీజేపీ 10 లక్షల వరకే ఉచిత వైద్యాన్ని అందించనున్నట్లు మేనిఫెస్టోలో తెలిపింది. మహిళలకు నెలకు రూ.2 వేల రూపాయలు అందజేస్తా మని కాంగ్రెస్ ప్రకటిస్తే.. బీజేపీ వంద రూపాయలు పెంచి మహిళలకు రూ. 2,100 ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చింది. అదేవిధంగా బీజేపీ యువతకు రెండు లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చింది.

## వంద రోజుల పాలనలో కాషాయ పాలకులు చేసిందేమీ లేదు

మోదీ ప్రభుత్వం వరుసగా మూడోసారి కేంద్రంలో కొలువుతీరిన తొలి వంద రోజుల పాలనలో చేసిందేమీ లేదని కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ అన్నారు. అన్ని మంత్రిత్వ శాఖలకు తాము 100 రోజుల కార్యాచరణ అజెండా నిర్ధారించుకున్నామని బీజేపీ ఆర్భాటంగా చెబుతూ వచ్చినా వాస్తవానికి చేసింది శూన్యమని మండిపడ్డారు. సచిన్ పైలట్ శుక్రవారం రాజస్థాన్‌లోని టాంక్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.రాజ్యాంగ పదవిలో ఉన్న లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని బెదిరిస్తున్న నేతలను కూడా కాషాయ పాలకులు వారించకపోవడం వారి స్వభావాన్ని, ఆలోచనా ధోరణిని ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. తొలి వంద రోజుల్లో వారు లేటరల్ ఎంట్రీ, వక్ఫ్ సవరణ బిల్లు చేపట్టినా రెండింటిపై యూటర్న్ తీసుకున్నారని అన్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ నేపథ్యంలో ప్రజల దృష్టి మరల్చేందుకు జమిలి ఎన్నికలకు క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ అనే వార్తలను తెరపైకి తెచ్చారని, ఈ నిర్ణయంపైనా కేంద్ర ప్రభుత్వం యూటర్న్ తీసుకుంటుందని అన్నారుఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, ఉత్తరాది రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాస్తవ అంశాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకొచ్చారని అంతకుముందు పైలట్ ఆరోపించారు. ఎన్నో అంశాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాల్సి ఉన్నా పార్లమెంట్‌లో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో యూటర్న్ తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ప్రస్తుత పార్లమెంటరీ వ్యవస్థలో జమిలి ఎన్నికలు సాధ్యమయ్యే పని కాదని, క్యాబినెట్‌లో ఆమోదించినంత మాత్రాన అమలు అంత సులభం కాదని వ్యాఖ్యానించారు. వీరు గత నిర్ణయాలపై యూటర్న్ తీసుకున్న తరహాలోనే జమిలి ఎన్నికలపైనా యూటర్న్ తీసుకుంటారని అన్నారు.జమ్ము కశ్మీర్‌లో తొలి దశ పోలింగ్‌లో బీజేపీ పూర్తిగా వెనుకబడిందని, హరియాణలో సైతం కాషాయ పార్టీది ఇదే పరిస్థితని పేర్కొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com